# ప్రార్థన
# 11

## ప్రార్థన కానిది ...

దేవుడు, విశ్వాసము, జీవితం అనే భావమంతటితో – ప్రార్థన కూడినదైనందున, దానిని కేవలం ఒక సూత్రానికో, పారిభాషిక పద్ధతికో తగ్గించకూడదు. ఈ పాఠాలకు జవాబులకంటె ప్రశ్నలే ఎక్కువ ఉన్నాయి. అవి లోతును, అభిప్రాయ దృష్టిని రేకెత్తిస్తుంటాయి. వాటికి మనోభావన కాకుండ, ఆలోచన అవసరమై ఉంటుంది. ప్రార్థన ఏమైయున్నది అనేదాని కంటెను ఏది ప్రార్థన కాదు అనేదానిమీద సత్యం మేలుగా గ్రహింపబడవచ్చు. ప్రార్థన ఏది కాదో అనుదినం జ్ఞాపకం చేసికొనవలసి ఉంటుంది. లేకుంటే – ప్రార్థనను మనం నిరర్థకమైన దానిగా హరించివేయవచ్చు.

**ప్రార్థనలు అత్యవసరతల కొరకు మాత్రమే కాదు.** "దేవుడు సహాయాన్ని ఆశ్రయించ డానికి కడపటివాడైనప్పుడు" ఆయన దేవుడు కాదు! విమానాన్ని నడిపే పైలట్లు పేరాచూట్లు ఉపయోగింపకపోయినా, తెలివిగా వారు వాటిని ధరిస్తారు. ప్రార్థన మొదటి ఆలోచనగానే తప్ప కడపటి ఆలోచనగా ఉపయోగించకూడదు. ఆపదకు అణగియుండే రియాక్షన్ కంటె మిన్నగా మన ప్రార్థనలు ఉండాలి. నీవు ప్రార్థించే దేవునికి వెనుక విగ్రహం పొంచియుందా? "నిజమైన దేవుని," "సరియైన దానికొరకు" వేడుకునేది ప్రార్థన. జవాబు పొందిన ప్రార్థనలోని మహా గొప్ప ఆశీర్వాదం నీకు కావాలనుకున్నది పొందడం కాదు కాని, దేవుని కార్యంలో చూడడమైయుంది. శ్రేష్ఠంగా ప్రార్థించడానికి మనం దేవుని శ్రేష్ఠంగా ఎరగడం కాదు, ... దేవుని శ్రేష్ఠంగా ఎరగడానికి శ్రేష్ఠంగా ప్రార్థించ నేర్చుకుంటాం. జీవించేది ప్రార్థించడానికే. ప్రార్థించడంవలన ప్రార్థించడం నేర్చుకుంటావ్. గనుక ప్రార్థన అనేది విషయం – టెక్నిక్ కాదు. "ప్రార్థనలో ఎవడును నైపుణ్యం సంపాదించడు." పైకి విరోధ భావంగా కన్పించినా, ఒకడు ఎంత ఎక్కువగా ప్రార్థి స్తుంటాడో, అతడు అంత తక్కువగా తన ప్రార్థనల విషయంలో సంతృప్తి చెందుతాడు. నిజమైన ప్రార్థన ఒకని వినయ మనస్సుకు తెస్తుంది – ఆత్మ సంబంధంగా యితరులకంటె తాను శ్రేష్ఠుడైనట్టి భావనను అది కలిగించదు. ప్రార్థన మీద ఒకడు పుస్తకం వ్రాసినంత మాత్రాన, ఎలా ప్రార్థించాలో తనకు బాగా తెలుసునని దాని అర్థం కాదు. నేను వ్రాసినవాటన్నిటిలో యిది అతి కష్టంగా ఉంది.

**ప్రార్థన రాయబారం పంపేదికాదు.** నిస్సహాయులైన నరులు దేవునితో బేరం ఆడడానికి ఏ ఆధారాలు లేవు. దేవునితో నీవు "లావాదేవీలు" జరుపలేవు. "నేనెప్పుడు ఎక్కువ అడుగ లేదు" అని ఒక వ్యక్తి ప్రార్థనలో దేవునికి చెప్పుతున్నాడు! ఇది ప్రార్థనను

సంపూర్ణంగా అపార్థం చేసికొనడమే ఔతుంది. మనకు ప్రసాదించాలని, మనలను దీవించాలని దేవుడు కోరుకుంటాడు. ఆయన మన దైనిక జీవితంలో ఉండాలని కోరుకుంటాడు. ఆయన దానికి వెనుకాడడు. ఇతరులు, అత్యవసరతలో, "నీవు అది జరిగించితే నేను యిది చేస్తాను" అని దేవునికి వాగ్దానం చేస్తారు. చెరసాలలో, హాస్పత్రులలో, సమాధుల దొడ్లలో చేసే వాగ్దానాలు అరుదుగా జరుగుతాయి. కొన్ని ప్రార్థనలు "బహు చిన్నవిగాను," మరికొన్ని "బహు దీర్ఘమైనవిగాను" మనం ఆలోచిస్తాం. దేవునికి "ఏదీ చిన్నదీ" కాదు "ఏదీ పెద్దదీ" కాదు.

**ప్రార్థన అద్భుతం కాదు.** "రోజుకొక అద్భుతం సాతానును దూరపరచదు." విశ్వాసం లోకాన్ని జయిస్తుంది. తుఫాను నడుమ అపొస్తలులు ప్రభువు కొరకు పెద్దగా కేకవేశారు! వారి విశ్వాసపు లేమికి ఆయన ఎల్లప్పుడు ఆశ్చర్యపోతూనే ఉండేవాడు. "అల్పవిశ్వాసులారా" అని మాత్రమే వారిని గద్దించేవాడు (మత్తయి 14:31; మొదలగునవి). ప్రార్థన పనికీ, ప్రయాసకూ, లేక జీవితానికీ మారుగా పెట్టబడినది కాదు. ప్రార్థన దేవునిని "ఉపయోగించుకునేది" కాదు – ప్రార్థన డ్యూటీకి రిపోర్టు చేసేది – పని చేయ వచ్చేది. "ప్రార్థన ఆ తరువాత నిరంతరం సంతోషంగా ఉంచే కాకమ్మ కథ కాదు." ప్రార్థన యుద్ధం, పోరాటం, మార్పు అయ్యింది. ప్రార్థన ఆత్మకు వ్యాయామశాల. నీవు అడిగింది పొందనందున దేవునితో రచ్చకు దిగేది అహంభావం. అరుదుగా అడగడం అవిశ్వాసం. రెండూ తప్పే.

**ప్రార్థన ఎన్నడూ అతిశయం కాదు.** ప్రార్థన నిస్సహాయత. ఆత్మ సంబంధమైన స్థితి యొక్క నిజ స్థితి దేవుని పసిబిడ్డవలె నమ్మడమే. వారు అడిగింది ఎల్లప్పుడు పొందుతున్నట్టు అతిశయించేవారు నన్ను భయకంపితునిగా చేస్తారు. ప్రార్థన ఒకని అధికునిగా చేసినట్టు భావించేవాడైనట్టయితే, అతడు ప్రార్థించినవాడు కాడు! ఏ ఒక్కడును దానియందు "నిపుణుడు కాడు." దానియందు అతిశయించాడంటే, దాన్ని పోగొట్టుకున్నవాడై యుంటాడు. ప్రార్థనయందు "శిఖరాగ్రపు అనుభవాలను" బైబిలు ఎన్నడు యివ్వదు. ప్రార్థన, అక్షరార్థంగా మనం దేవుని పిలవడం కాదు. ... ప్రార్థన అనేది దేవుడు మనలను పిలిచేలా అనుమతించేదైయుంది. ప్రార్థన, అహంభావం– రెండును ఒకదానితో నొకటి మిళితం కావు.

**ప్రార్థన రాజీనామా కూడా కాదు.** కొందరు ప్రార్థిస్తారు గాని, ఏమి ఎదురు చూడరు. ఎందుకంటే అది ఆజ్ఞయేనట. నీవు దాన్ని నమ్మకుంటే, దానికొరకు ప్రార్థించకుండా ఉండు! ప్రార్థన అనేది ప్రతి విశ్వాసి యొక్క జన్మ హక్కు – కేవలం కొద్దిమంది పరమ భక్తుల యొక్క వరం మాత్రమే కాదు! "దీనివలన ఏ ప్రయోజనం లేదు" అంటూ ప్రార్థన నుండి లేచుట అవిశ్వాసం. దేవుడు నమ్మదగినవాడు. ఆయన చాలినవాడు. ప్రార్థన దేవుని కలిసికొనే చోటైయుంది. "నేను దేవుని యొక్క విశ్వాస్యతను స్థాపిస్తాను" అని ప్రార్థన అంటుంది. దేవుడు నీకు ఏమి చేయలేదో లేక ఆయన నీకు ఏమి చేశాడో నీవు చూడవచ్చు. మానవ ప్రార్థన సంగతులను జరిగించేలా దేవుడు తన అనంత జ్ఞానంలో ప్రార్థనా వ్యవధిని సృజించాడు. దానిని నమ్ము. దానిని ఉపయోగించుకో.

# ఆత్మయందు ప్రార్థించుట

## (ఎఫెసీ. 6:18; యూదా 20)

> "**ఆత్మ**వలన ప్రతి సమయమునందును ప్రతి విధమైన ప్రార్థనను విజ్ఞాపనను చేయుచు ..." (ఎఫెసీ. 6:18).
>
> "ప్రియులారా, మీరు విశ్వసించు అతిపరిశుద్ధమైనదానిమీద మిమ్మును మీరు కట్టుకొనుచు, పరిశుద్ధాత్మలో ప్రార్థనచేయుచు ..." (యూదా 20).
>
> "అటువలె **ఆత్మయు** మన బలహీనతను చూచి సహాయము చేయుచున్నాడు. ఏలయనగా మనము యుక్తముగా ఏలాగు ప్రార్థన చేయవలెనో మనకు తెలియదు గాని, ఉచ్చరింప శక్యముకాని మూలుగులతో ఆ **ఆత్మ** తానే మన పక్షముగా విజ్ఞాపనము చేయుచున్నాడు" (రోమా 8:26).
>
> "నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను, అనగా సత్యస్వరూపియగు **ఆత్మ**ను మీకనుగ్రహించును. లోకము ఆయనను చూడదు, ఆయనను ఎరుగదు గనుక ఆయనను పొందనేరదు; మీరు ఆయనను ఎరుగుదురు. ఆయన మీతోకూడ నివసించును, మీలో ఉండును" (యోహాను 14:16, 17).

రెండు ప్రాథమిక విషయాలు: బైబిలును ఎరుగక పోవడం – ఆత్మ సంబంధమైన ఎదుగుదల లేమి – అటు లోకాన్ని, యిటు సంఘాన్ని నాశనం చేస్తాయి. బైబిలు జ్ఞానం అవసరం, ఎదుగుదల తప్పనిసరి. పరిశుద్ధాత్మ ఉన్నాడు. ఆయన "భూతమో," లేక "అదో" కాదు. ఆయన దేవత్వంలోని మూడవ వ్యక్తి. క్రైస్తవులు "ఆత్మయందు" జీవిస్తారు, "ఆత్మలో" ప్రార్థిస్తారు. ఇది మన ఆలోచనను, మన ఆచరణను కోరుతుంది. పరిశుద్ధాత్మను అలక్ష్యపెట్టడమో, నిర్లక్ష్యం చేయడమో, దుర్వినియోగం చేయడమో కూడదు. ఈ సత్యాన్ని మనం తీవ్రంగా పరిగణించాలి.

### అపార్థములు

నేడు ఆత్మ చుట్టు అనేక అపార్థాలు చుట్టబడియున్నాయి

(1) **తప్పుడు ఆత్మీయానుభవం.** ఆత్మీయానుభవం పగతీర్చుకొనడంతో తిరిగి వచ్చింది. మతం సజీవంగానే ఉందిలే, అయితే అది బైబిలు ప్రకారమయ్యిందేనా? ఆత్మీయానుభవాన్ని తేలికగా నకిలీ చేయవచ్చు. మనలో ఎక్కువ మంది తేలికగానే ఫూల్ చేయబడవచ్చు. మత్తయి 6లో ప్రభువైన యేసు తమాషాగా వర్ణించాడు – మనుష్యులు తమ బహుమానాలకు ముందు బూరలు ఊదించుకొనడం, జనుల మధ్య దీర్ఘ ప్రార్థనలు

చేయడాన్ని జనులు కోరుకుంటారట! వారు ఉపవాసమున్నట్టు తెలియడానికి గాను ముఖం వికారం చేసికొంటారట! అది ఎంత బుద్ధిహీనత! అయినా, వారు రాణిస్తారు! “వారు తమ ఫలము పొందియున్నారు” అని ప్రభువు తెలియజేశాడు.

నిజంగా, ఆత్మీయానుభవం పరిశుద్ధాత్మతో సంబంధం కలిగియుండాలి! ఆత్మ లేకుండ ఎవడును ఆత్మీయానుభవం గలవాడైయుండలేడు! ఆత్మీయానుభవం నిస్సహాయ స్థితినుండి వస్తుంది. ఆత్మీయానుభవం యొక్క నిజత్వం దేవునిమీద ఆధారపడియుంటుంది. అది డాంబికంగా ప్రదర్శింపబడేవరకు క్రైస్తవ్యం అద్భుతంగానే ఉంటుంది!

(2) **అబద్ధపు పరిశుద్ధాత్మ**. పరిశుద్ధాత్మను పొందామని చెప్పుకునేవారు తరచుగా బైబిలును ఎరుగనివారును, “అర్థ రహితమైన” వారుగాను ఉంటారు. పరిశుద్ధాత్మ బైబిలుకు సంబంధించినవాడు అర్థ సహితంగా ఉన్నవాడైయున్నాడు. పరిశుద్ధాత్మపై ప్రత్యేకంగా దృష్టిని కేంద్రీకరించేవాని విషయంలో జాగ్రత్తగా ఉండు. ఆత్మకు ప్రత్యేకమైన పేరును సయితం బైబిలు చూపలేదు. దేవత్వంలోని ఆయన వ్యక్తియైయున్నా, ఆయన తెర వెనుక ఉన్నాడు. ప్రభువైన యేసును ఘనపరచడంవలన దేవుని ఆనందింపజేయడానికే ఉన్నాడు. నేడు పరిశుద్ధాత్మ పొందే శ్రద్ధ అంతా ఆయనను కలవరపెట్టుతూ ఉంటుంది. ఆత్మను గూర్చిన క్లెయిమ్స్ చేసికొంటూ **ఆత్మ** లేఖనాలకు విరుద్ధంగా ఏమీ చెప్పదు – అంటే తమకు ఆత్మ ఉందని చెప్పుకొంటూ లేఖన విరుద్ధంగా ఉండేవారిని గూర్చి జాగ్రత్త. **ఆత్మ** ప్రేరణవలన బైబిలు వచ్చింది (2 పేతురు 1:20, 21) లోతైన బైబిలు పఠనానికి వేరుగా ఆత్మ కావాలని కోరేవారిని గూర్చి జాగ్రత్త.

(3) **ఆత్మ సంబంధమైన అబద్ధపు శక్తి**. పరిశుద్ధాత్మ పేరును ఉపయోగించి తమకు ఎంతో వింతైన శక్తి ఉన్నట్టు నేడు అనేకులు చెప్పుకొంటున్నారు. “ఆకాశంనుండి డబ్బు ఊడిపడుతుందని,” సమస్త వ్యాధులు బాగు చేస్తామని, విజయంనుండి విజయానికి వారు వెళ్లుతునే ఉంటారు. అది జీవిత వాస్తవం కాని, ఆత్మ వాస్తవం కాని కాదు. ప్రార్థన అనేది నిస్సహాయత. ఇందువలననే నిజమైన ప్రార్థన అసహజమై యుంటుంది. ఆత్మవలన వ్యక్తిగతమైన మహిమను నీవు కోరినట్టయితే, తప్పు చేసినవాడవౌతావు! “వ్యక్తిగతమైన అద్భుతాలు,” వ్యక్తిగతమైన శక్తి కావాలని కోరడం తప్పు. “ఆత్మ పూర్ణులైయుండుడి” అని పౌలు మనకు ఆజ్ఞాపిస్తాడు (ఎఫెసీ. 5:18). “ఆత్మయందు బాప్తిస్మం పొందుడని” మనం ఎన్నడు ఆజ్ఞాపించబడలేదు. “ఆత్మ మనయందు నివసించాలంటే,” లేక “ఆత్మను మనం వరంగా పొందడాన్ని” – “ఆత్మచే నింపబడడం” అని చెప్పబడ్డాం. ఈ ఆజ్ఞకు మనం లోబడాలి. ఈ ఆజ్ఞ ఆవశ్యకమైన స్థితిలో ఉంది: “నీవు నింపబడాలి.” ఇది ఎదిరింపని అకర్మక ప్రయోగంలో ఉంది: “ఆత్మ నిన్ను నింప నిమ్ము.” మరోవిధంగా చెప్పాలంటే, ఒక గ్లాసును లేదా బకెట్‌ను నీటితో నింపినట్టు ఆత్మతో మనలను మనమే నింపుకోము. పరిశుద్ధాత్మ మనలో నివసిస్తాడు. మనలను మనమే వదలు కొన్నప్పుడు, ఆత్మ మనలను దీవించేలా అనుమతించబడతాము. మనలను మనమే సాతానుకు గాని ఆత్మకుగాని అప్పగించుకోవచ్చు.

(4) **తప్పుడు, అవివేకపు అభిప్రాయాలు**. తప్పుడు అభిప్రాయాలు, మరియు అవివేకపు క్రైస్తవ్యం శరీర సంబంధమైనవే – ఆత్మ సంబంధమైనవి కావు (1 కొరింథీ. 3). ఆత్మ

అవివేకపు కార్యాన్ని జరిగించదు. **ఆత్మ** అపొస్తలులను సర్వ సత్యంలోనికి నడిపించునని ప్రభువు తెలిపాడు (యోహాను 13-17). ఆ వాక్యం ద్వారా లోకం మనలను గూర్చియు, నీతిని గూర్చియు, తీర్పును గూర్చియు ఒప్పుకొన చేస్తాడు (యోహాను 16:7-11). ప్రభువైన యేసు అపొస్తలులకు ఎలాగో, ఆత్మయు – మనకు అలాగే. మనస్సు మారి నూతనమగుటవలన ఎదుగుదల వస్తుంది (రోమా 12:1, 2). "యేసే జవాబు" అని కొందరు కేకలు వేస్తారు దేనికి? తాను "మార్గమును, సత్యమును, జీవమునై యున్నట్టు" ప్రభువైన యేసు చెప్పుకొన్నాడు (యోహాను 14:6).

బైబిలు దేవుని చివరి సందేశమైయుంది. ఈ సత్యాన్ని మనం ఎన్నడూ మరువకూడదు. బైబిలు నాపై ఆధారపడి యుండదు. "బైబిలు నాకు చెప్తుతుంది" అనడం తప్పు. "బైబిలు చెప్తుతుంది" – నిలుపు! దేవుని సంఘం సర్కస్ కాదు. ఆత్మ గారడీ పనులు చేయదు. వ్యక్తిగతమైన అనుభవాలు ఎంత గొప్పవైనా కావచ్చు. అవి బైబిలుకు సాటికావు. అది సంపూర్ణమైనది, కడపటిది.

(5) **అబద్ధపు శక్తి. ఆత్మ** మనకు శక్తియైయున్నాడు, అయితే అలా ఒత్తి పలకడాన్ని మనం తేలికగా దుర్వినియోగం చేయవచ్చు. శక్తిని ఊరకయే కోరడం గారడీ చేయడానికే. గారడీలు చేయడం తప్పు. ఎందుకంటే శక్తియొక్క వ్యక్తి లేకుండ అసాధారణమైన శక్తి గారడీవానికి కావాలి. దేవునితో వ్యక్తిగతమైన సంబంధం లేకుండ ఉండే శక్తి తప్పుడుది. **ఆత్మ** వ్యక్తియైయున్నాడు; ఆయనను మనం ఒక ప్రదర్శనంగా కుదింపకూడదు.

## వాస్తవాలు, వాస్తవాలు, అధికమైన వాస్తవాలు

మూడు కారణాలనుబట్టి మనం ఆత్మయందు ప్రార్థిస్తాం.

(1) యాంత్రికమైన దానినుండి యిది పైకెత్తుతుంది. "మతంలో మనం మొనగాళ్లమై" యుండి, "ఆత్మ సంబంధంగా మృతులమైయుండవచ్చు." ప్రార్థన ఎంత గొప్పదంటే, దాన్ని బయలుపరచేలా తండ్రిని చేసింది, దాన్ని ఆచరించేలా కుమారుని చేసింది, ఆత్మ మనకు సామర్థ్యం కలిగించేలా చేసింది. ప్రార్థన యాంత్రికమైనదై అయినా అయ్యుండాలి లేక ఆత్మ సంబంధమైనదైనా అయ్యుండాలి – అది ఆ రెండును అయ్యుండనేరదు.

నడిపింపు కొరకు మనం దేవుని వేడుకొనినప్పుడు, "నీ జీవితాన్ని నా కిమ్ము" అని ఆయన అడుగుతాడు. ఇది నిజం, ప్రాధాన్యత కలిగింది. వేరైన, ప్రత్యేకించిన విషయాలలో దేవుడు మనలను నడిపింపకోరాడు. ప్రత్యేకించిన పరిధుల్లో మనకు సమస్యలున్నాయి ఎందుకంటే మన జీవితాలు యావత్తు ఆయనకు సమర్పించ నిరాకరిస్తాం గనుక.

అక్షరార్థంగా చట్టాన్ని ఆచరిస్తూ, ఆ చట్టంయొక్క నిజ రూపాన్ని నిర్లక్ష్య పెట్టడం సులభం. కొందరైతే, "సాతానుకంటె పరిశుద్ధాత్మకు ఎక్కువగా భయపడతారు"! ఆత్మ సంబంధమైన ప్రార్థనకు ఆలోచన, లోతు అవసరమైయుంటాయి. ఆలోచనకు అనేకమంది "సమయానికి తగిన జవాబులు కోరుకుంటారు" ఆలోచన నిర్ణయాలతో కూడినదై యుంటుంది. లోతైన అనుభవంలోనుండి ఎదుగుదలను కోరుతుంది. మనలో చాలా కొద్ది మందిమి అంత దూరం వెళ్లాం. ఉద్వేగం లేఖనానుసారమైనదే, ఉన్మాదం లేఖనానుసారమైనది కాదు. ఉద్వేగానికి మనం ఎన్నడు భయపడనక్కరలేదు. ఆత్మయందు ప్రార్థించడమనేది

యాంత్రికంగా చేసే స్థితినుండి వ్యక్తిగతమైన ఆత్మీయానుభవానికి మనలను లేవనెత్తుతుంది.

(2) యుక్తంగా ఎలాగు ప్రార్థన చేయవలెనో మనకు తెలియదు (రోమా 8:26). నేను ఎంత ఎక్కువ కాలం జీవించితే, నేను ఎంత తక్కువగా తెలిసికొన్నానో ఎరుగుతాను. నేను చిన్నవాడనైయున్నప్పుడు, నాకు తెలివిలేదు – అయితే ఆ సంగతి నాకు అప్పుడు తెలియలేదు! నేను యిప్పుడు వృద్ధుడనైయుండి – అప్పుడు నాకు తెలివి లేదని యిప్పుడు తెలిసికున్నాను. రోమా 8 విజయవంతమైన క్రైస్తవ జీవితాన్ని గూర్చి తెలుపుతుంది. అందుకు సాధనం దేవుని ఆత్మ. మన జీవితాల్లో ఆత్మ సంపూర్ణంగా జోక్యం కలిగియున్నట్టు రోమా 8వ అధ్యాయం బోధిస్తుంది. అంటే ఆయన మన ప్రార్థనల్లో సంపూర్ణ జోక్యం కలిగియున్నట్టు అర్థం. మనం దేవునికి, క్రీస్తు అధికారాన్నిబట్టి ఆత్మలో ప్రార్థించుతాం! ఆత్మ యొక్క ప్రధాన కార్యం మన రూపాలను మార్చడమేనని రోమా 8 బోధిస్తుంది. సిలువ వద్ద పిరికివారైన అపొస్తలులు, పెంతెకొస్తు దినాన గర్జించు సింహాలులా మాట్లాడారు. వ్యత్యాసానికి కారణం "అనుకూలంగా ఆలోచించడమో," లేక "మంచి వాతావరణమో" కాదు. వ్యత్యాసానికి కారణం ఆత్మయే. ఆత్మ వారిని మార్చాడు లేక రూపాంతరం చేశాడు. మనలో ఎక్కువ మందికి మన జీవితాల్లో ఎక్కువ ఆనందం ఉంటుంది. తన వాక్యం ద్వారా ఆత్మ మనకు ధైర్యాన్ని, ఆనందాన్ని ప్రసాదిస్తాడు. మనం దేవుని పిల్లలం. మనం దిక్కులేనివారుగా జీవించకూడదు! ఆత్మచే నింపబడిన జీవితాలు జీవితాలను మార్చుతూ, గృహాలను రూపాంతరం చేస్తాయి.

(3) పరిశుద్ధాత్మ మన పక్షంగా విజ్ఞాపన చేస్తున్నాడు. రోమా 8:26, 27 యిలా అంటుంది:

> అటువలె **ఆత్మయు** మన బలహీనతలను చూచి సహాయము చేయుచున్నాడు. ఏలయనగా మనము యుక్తముగా ఏలాగు ప్రార్థన చేయవలెనో మనకు తెలియదు గాని, ఉచ్చరింప శక్యముకాని మూలుగులతో ఆ **ఆత్మ** తానే మన పక్షముగా విజ్ఞాపనము చేయుచున్నాడు. మరియు హృదయములను పరిశోధించువాడు **ఆత్మ** యొక్క మనస్సు ఏదో యెరుగును; ఏలయనగా ఆయన దేవుని చిత్తప్రకారము పరిశుద్ధుల కొరకు విజ్ఞాపనము చేయుచున్నాడు.

ఈ ప్రతిపాదన కష్టమైనది – అయితే దానిని ఎందుకు ఎదిరించాలి? ఎందుకు దానిని తప్పించాలి. ఆత్మ విజ్ఞాపనం చేస్తాడు. దేవునికిని, నరునికిని మధ్యవర్తి యేసు మాత్రమే (1 తిమోతి 2:5). ఏదియెలాగున్నా, క్రైస్తవులు ఒకరికొరకు ఒకరు విజ్ఞాపన చేసికొనేటప్పుడు, ఆత్మ ఎందుకు చేయలేదు? ఆత్మకు వేరుగా క్రైస్తవులు "రక్షింపబడి, పరిశుద్ధపరచబడి, శక్తివంతులుగా చేయబడి, శిలగా మారిపోతారని" ఎవరో ఒకడు అన్నాడు. ఎంత విషాదకరం! ప్రభువైన యేసు మనకొరకు మధ్యవర్తిత్వం చేస్తాడు. చెప్ప శక్యము కాని మూలుగులతో ఆత్మ మన పక్షంగా విజ్ఞాపనం చేస్తాడు. ఎలాటి దేవుడు! ఎలాటి రక్షకుడు! ఎలాటి ఆత్మ!

## సబ్జెక్టివ్ అధికారం

క్రైస్తవ్యంలో లోబడియుండెడు అధికారము, ముఖ్యాధికారం లేక సంపూర్ణాధి

కారమును ఉంది. బైబిలు ఆబ్జెక్టివ్ అధికారం. "యెహోవా యీలాగు సెలవిచ్చు చున్నాడు." నమ్మి లోబడు. ఏదియెలాగున్నా, ఆబ్జెక్టివ్‌ను నొక్కి చెప్పి సబ్జెక్టివ్‌ను అలక్ష్యం చేస్తాం. బైబిలు మన మత సంబంధమైన కడపటి అధికారం. ఏదియెలాగున్నా, బైబిల్లోని అనేక సూత్రాలు లోనణగి యుండేవే. జ్ఞానం లోనణగియుండేదే. మనస్సాక్షి లోనణగి యుండేదే. "విగ్రహములకు బలియిచ్చిన ఆహారం" విషయంలో ఒక క్రైస్తవుడు మరియొకనితో భిన్నాభిప్రాయం కలిగి యుండవచ్చు. అభిప్రాయానికి సంబంధించిన దానికిని ఆజ్ఞకును మధ్యగల వ్యత్యాసం విషయంలో ఎన్నడు తబ్బిబ్బు చెందకూడదు. లోనణగియుండు అధికారాన్ని మానవ అభిప్రాయాలతో, యిష్టాలతో సమంగా ఎంచకూడదు. లోనణగియుండే అధికారం అధికారమే (రోమా 14:23). లోనణగియుండే అధికారం మన స్వార్థపరత్వం కాదు. అభివృద్ధి లోనణగియుండేదే. శీలం అనేది లోనణగియుండేదే. లౌకికం అనేది విరుద్ధమైన లోబడడం.

సబ్జెక్టివ్‌గా, ప్రార్థనను రుజువు చేయలేము, జ్ఞానాన్ని రుజువు చేయలేం. మోసపోయిన ప్రజలు చెప్పుకునే పోకిరి చేష్టల విషయం జాగ్రత్త. సబ్జెక్టివ్‌గా వారి విషయం జాగ్రత్త. నడిపింపు సబ్జెక్టివే. మనకు జవాబులు చెప్పడానికి దేవుడు నల్లబల్లతో రాడు. బైబిలు మనకు శాశ్వతమైన సూత్రాలను బోధిస్తుంది. శీలం మనలో అత్యున్నతమైన నీతిశాస్త్రాన్ని నిలుపుతోంది. ... తరువాత ప్రత్యేకమైనవి మనవి. దేవుని కుమారులు కావాలే తప్ప – మానవ యంత్రాలు కాదు. దేవునికి వయస్సు వచ్చినవారు కావాలి – శిశువులు కాదు. "నిలువలో ఉన్న" సమస్యలకు "నచ్చే" జవాబులున్న చిన్న రూల్స్ పుస్తకం ఏదీ లేదు. మనం బాధ్యతగలవారమై ఉండాలని దేవుడు కోరతాడు. మనం వృద్ధి పొందినవారంగా ఉండాలని ఆయన కోరతాడు. ఎలా జీవించాలో దేవుడు మనకు తెలియజేస్తాడు – కాని ఆయన ప్రత్యేకమైన పనులను ఆయన శాసించడు. క్రైస్తవునికి ఎలాటి జంట ఉండాలో తెలుపుతాడు, అయినా ఏ పేర్లను ఆయన తెలుపడు. దేవుని మనస్సును ఆయన చిత్తాన్ని తెలిసికొనడానికి బైబిలు చదువుతాం. వాటిని వర్తింప చేసికొనే జ్ఞానం కొరకు మనం ప్రార్థిస్తాం. ఆత్మ మన ప్రార్థనలో పని కలిగియుంటాడనే విషయంలో వింతగాని లేక తబ్బిబ్బుగాని లేదు.

దేవుని మనం ఆత్మతో ఆరాధిస్తాం (యోహాను 4:23, 24). తన మోకాళ్ల మీదనుండి పరలోకానికి అందుకొనడం మనిషి యొక్క అత్యున్నతమైన ఎత్తయి ఉంది! ఆరాధన ఆత్మచే నింపబడిన క్రైస్తవులనుండి మాత్రమే వస్తుంది (ఎఫెసీ. 5:18). దేవుని కృపా ఏర్పాటును గూర్చి రోమా 8 గొప్ప అధ్యాయమైయుంది. దానిలో ప్రధాన పాత్రధారి పరిశుద్ధాత్మ (మత్తయి 7:11; లూకా 11:13 చూడు). దేవుని దీవెనలను యివ్వడానికి పరిశుద్ధాత్మ దేవుని ఏజెన్సీయై ఉన్నాడు. ప్రార్థించడం అతి కష్టమైనప్పుడు, కష్టమైనదాన్ని ప్రార్థించు!

"ప్రభువా, నేను ప్రార్థనయందు నమ్మికయుంచను.
నేను నీయందు విశ్వాసముంచుచున్నాను.
విశ్వాసంతో ప్రార్థన చేయ నాకు నేర్పించండి."